క్లుప్తంగా

'సుధీర్‌కుమార్‌ను గెలిపించండి'



లింగాలఘణపురం: వరంగల్ పార్లమెంట్ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ సుధీర్‌కుమార్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని జనగామ ఎమ్మెల్యే, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి కోరారు. బుధవారం బీఆర్‌ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో లింగాలఘణపురం మండల బీఆర్‌ఎస్ కార్యకర్తల ఎంపీ ఎన్నికల సన్నాహక సమావేశం మండల పార్టీ అధ్యక్షుడు బస్వగాని శ్రీనివాసు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా పల్లా హాజరై మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే రాజయ్య, ఎంపీపీ జయశ్రీ, సీనియర్ నాయకుడు చేవెల్లి సంపత్, ఉడుగుల భాగ్యలక్ష్మి, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కును వినియోగించుకోవాలి

స్టేషన్‌ఘన్‌పూర్: ఓటుహక్కు ఎంతో విలువైందని, ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఐసీడీఎస్ సీడీపీఓ ఫ్లోరెన్స్ అన్నారు. స్థానిక జీపీ కార్యాలయంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో స్వీప్ కార్యక్రమంపై బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీఓ సుధీర్‌కుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

అనుమానాస్పద మృతిగా కేసు నమోదు

లింగాలఘణపురం: మండలంలోని కుందారం గ్రామానికి జక్కుల సంపత్ (30) మృతిపై కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చింత రాజు తెలిపారు. పాలకుర్తి మండలానికి చెందిన బోడ విక్రమ్ అలియాస్ కృష్ణపై అనుమానం ఉందని తల్లిదండ్రులు ఫిర్యాదు చేయగా పోలీసులు విచారణ చేపడుతున్నారు. జక్కుల సంపత్‌ను ఇంట్లో నుంచి విక్రమ్ తీసుకెళ్లడం, సాయంత్రం తన కారులోనే శవమై ఉండడంతో ఇరువురి కలిసి పశువుల వ్యాపారంలో వచ్చిన విబేధాలతోనే సంపత్‌ను హత్య చేసినట్లు అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులు విచారణ జరుపుతున్నారు. విక్రమ్‌ను పోలీసులు అదుపులోనికి తీసుకొని విచారిస్తుండగా అతనితో పాటు మరో ముగ్గురు వ్యక్తులు కూడా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.

టీవీ చోరీ కేసులో అరెస్టు

జనగామ: జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో పని చేసే సెక్యూరిటీ గార్డు అఖిల్ టీవీ చోరీ చేయగా, బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు సీఐ రఘుపతిరెడ్డి తెలిపారు. ఆస్పత్రిలో నాలుగు సంవత్సరాలుగా సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నాడని, కుటుంబ పోషణకు డబ్బులు సరిపోక పోవడంతో సులువుగా సంపాదించాలనే ఆశతో చోరీకి పాల్పడినట్లు చెప్పారు. అఖిల్ పోలీసుల ముందు చోరీ చేసినట్లు ఒప్పుకోవడంతో అరెస్ట్, రిమాండ్ చేసినట్లు స్పష్టం చేశారు. ఆయన వెంట ఎస్సై రఘుపతి, తదితరులు ఉన్నారు.

పేదల పక్షాన పోరాడేవారినే గెలిపించాలి

నర్మెట/బచ్చన్నపేట: పేదల పక్షాన పోరాటం చేస్తున్న కమ్యూనిస్టులనే గెలిపించాలని సీపీఎం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్ కోరారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నర్మెట, బచ్చన్నపేట మండలకేంద్రాల్లో బుధవారం పార్టీ శ్రేణులతో కలసి ప్రచారం నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకిచ్చిన హామీలను తుంగలో తొక్కడంతో పాటు ప్రజా వ్యతిరేక చట్టాలతో రైతుల, విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారని అన్నారు. కార్పొరేట్ వ్యవస్థలకు కొమ్ము కాస్తున్న మోదీ సర్కార్‌కు ఈఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. నాయకులు మోకు కనకారెడ్డి, ప్రసాద్, ఎంవి రమణ, అహల్య, వెంకటేష్, విజేందర్, ధర్మభిక్షం పాల్గొన్నారు.

ఆర్థికసాయం



బచ్చన్నపేట: మండల కేంద్రానికి చెందిన ఆటో డ్రైవర్ షేక్ ఫాజిల్ కూతురు సమీరకు ఆపరేషన్ నిమిత్తం కాంగ్రెస్ పార్టీ నాయకుడు నాగపురి కిరణ్‌కుమార్‌గౌడ్ రూ. 10 వేల ఆర్థిక సాయం బుధవారం అందజేశారు. అలాగే మండల కేంద్రానికి చెందిన పార్టీ కార్యకర్త దేవరకొండ మహేష్ రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఆయనను పరామర్శించి రూ. 5వేలను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమీరకు కడుపులో కణతి ఆపరేషన్ కోసం ప్రభుత్వం తరఫున ఆర్థిక సాయం అందేలా చూస్తానని తెలిపారు. ఎంపీటీసీలు నల్లగొని పుష్ప, అల్వాల రాధ, నాయకులు బాలకిషన్‌గౌడ్, ఎల్లయ్య, మహాత్మాచారి, చెరుకూరి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ఇంటర్మీడియట్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ



బి.దివ్రియ | డి.లావన్య | ఎల్.సుమలత



హారిక | మనోజ్‌కుమార్ | జె.అనివాస్



అమీర్ పాషా

జనగామ: రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో జనగామలోని ప్రభుత్వ కళాశాల విద్యార్థులు మొదటి, ద్వితీయ సంవత్సరంలో ప్రతిభ కనబరిచి అత్యుత్తమ ఫలితాలు సాధించారు. ద్వితీయ సంవత్సరం సీఎస్‌లో బి.దివ్రియ 983/1000 మార్కులు సాధించింది. ప్రభుత్వ జూనియర్ కళాశాల, జనగామ రైల్వేస్టేషన్ ఏరియాకు చెందిన డి.లావన్య సీఈసీ ద్వితీయ సంవత్సరంలో 927/1000, సుమలత సీజీటీ మొదటి సంవత్సరంలో 466/500 మార్కులు సాధించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ధర్మకంచకు చెందిన మొగులగాని హారిక ద్వితీయ సంవత్సరం బైపీసీలో 943/1000, ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో అమనగంటి మనోజ్‌కుమార్ 873/1000, జనగామ మైనార్టీ రెసిడెన్షియల్‌కు చెందిన మొదటి సంవత్సరం ఎంపీసీ విద్యార్థి జె.అనివాస్ 434/470 మార్కులు సాధించగా, ద్వితీయ సంవత్సరంలో మహమ్మద్ అమీర్‌పాషా 954/1000, ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో శివ వెంకటవరప్రసాద్ 946/1000, బైపీసీలో మహమ్మద్ అక్రమ్ 911/1000, బి.అనిల్ 906, బైపీసీ మొదటి సంవత్సరంలో జి.అక్షయ్ 406/440 మార్కులు సాధించారు. కాగా, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపాల్ అనిల్‌బాబు, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి బి.రవీందర్ అభినందించారు.

100శాతం ఫలితాలతో టీఎస్‌ఆర్‌జేసీ ఆదర్శం



మహ్మద్ అఫ్రీన్ | శ్రావ్య | వైష్ణవి



అశ్విత | నవ్యశ్రీ | నేహాశ్రీ

కొడకండ్ల: ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో మండల కేంద్రంలోని టీఎస్‌ఆర్‌జేసీ విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణతతో ఆదర్శంగా నిలిచారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో 42, బైపీసీలో 31 మందికి గాను అందరు ఉత్తీర్ణులైనారు. ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో మహ్మద్ అఫ్రీన్ 465, జి.శ్రావ్య 465, పి.వైష్ణవి 465 మార్కులు సాధించగా బైపీసీలో నర్మెట్ట అశ్విత 434 మార్కులు సాధించింది. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో 34, బైపీసీలో 35 మందికి గాను అందరు ఉత్తీర్ణులు కాగా బైపీసీలో నవ్యశ్రీ 986, ఎంపీసీలో నేహాశ్రీ 982 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. అలాగే మోడల్ స్కూల్‌లో ప్రథమ సంవత్సరం ఎంపీసీలో 30 మందికి 27, బైపీసీలో 32 మందికి 22, సీఈసీలో 9మందికి ఐదుగురు విద్యార్థులు ఉత్తీర్ణులు కాగా చిక్కుడు కీర్తన(ఎంపీసీ)425, బైపీసీలో పండుగ కావ్య 371, సీఈసీలో నూకల అశ్విత 406 మార్కులతో టాపర్లుగా నిలిచారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో 42 మందికి 40, బైపీసీలో 19కి 18, సీఈసీలో 28 మందికి 28 మంది ఉత్తీర్ణులైనారు. ఎంపీసీలో నాగవెల్లి నికిత 968, మొగిలి అనూష 966, పయ్యావుల అశ్విని 940, బైపీసీలో ముక్కావుల దుర్గాభవని 938, సీఈసీలో ఇస్లావత్ స్రవంతి 861 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో ఎంపీసీలో 29కి 23, బైపీసీలో 13కు 11, సీఈసీలో 10కి 6, హెచ్ఈసీలో 18 మందికి 8, ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో 29కి 26, బైపీసీలో 15కు 14, సీఈసీలో 11కు 10, హెచ్ఈసీలో 18కి 15 మంది ఉత్తీర్ణులైనారు. ఎంపీసీలో జంగిలి ప్రసన్నలక్ష్మి 925, ప్రథమ సంవత్సరంలో ఎంపీసీలో కె.వినూత్న 464 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు.

మోడల్ స్కూల్ విద్యార్థుల హవా
జిల్లా టాపర్‌గా కె.హక్షన



హక్షన | సాయిచరణ్ | ఐ.హరిణి



కె.రవళి | ఎ.హరిబాబు | వైష్ణవి



డి.రమ్య | అమృత్‌నూర్ | వి.శ్రావణి



ఎల్.అఖిల

స్టేషన్‌ఘన్‌పూర్: ఇంటర్మీడియట్ ఫలితాల్లో స్టేషన్‌ఘన్‌పూర్ మోడల్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చూపారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ మార్కులు సాధించి అందరి మన్ననలు పొందుతున్నారు. మోడల్ స్కూల్ నుంచి ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 92 మంది పరీక్షలకు హాజరుకాగా 57 మంది, ప్రథమ సంవత్సరంలో 60 మందికి 31 మంది ఉత్తీర్ణులయ్యారని ప్రిన్సిపాల్ శ్రీకాంత్ తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపీసీలో కె.హక్షన 979 మార్కులు సాధించి మోడల్‌స్కూల్స్‌లో జిల్లా టాపర్‌గా నిలిచింది. ఎంపీసీలో ద్వితీయ సంవత్సరంలో ఎం.సాయిచరణ్ 958 మార్కులతో టాపర్‌గా నిలిచారు. సీఈసీలో ద్వితీయ సంవత్సరంలో ఐ.హరిణి 952 మార్కులు, అదేవిధంగా ప్రథమ సంవత్సరంలో బైపీసీలో కె.రవళి 426, ఎంపీసీలో కె.ప్రశాంత్ 371, సీఈసీలో ఎ.హరిబాబు 429 మార్కులతో మోడల్‌స్కూల్ టాపర్లుగా నిలిచారు. ఘన్‌పూర్ ప్రభుత్వ మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ చాటారని ప్రిన్సిపాల్ మాధవీలత తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో కె.వైష్ణవి 973 మార్కులతోటాపర్‌గా నిలువగా, డి.రమ్య 948, పి.ఉష్రశ్రీ 920 మార్కులు సాధించారు. బైపీసీలో ఎండీ.అమృత్‌నూర్ 947, ఎస్.సుస్మిత 938, ఆష్మ 924 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరంలో ఎంపీసీలో వి.శ్రావణి 461, హమీషా 457,ఎస్.మహేశ్వరి 437, బైపీసీలో ఎల్.అఖిల 431, ఎండీ.నస్రీన్ 427, ఎండీ.షాషిన్ 418 మార్కులు సాధించారు. నమిలిగొండ శివారు కస్తూర్బా విద్యాలయంలో ఇంటర్ ఫస్టియర్‌లో సీఈసీ నుంచి 17 మంది పరీక్షకు హాజరుకాగా 10 మంది ఉత్తీర్ణత సాధించారు. ఎంపీహెచ్‌డబ్ల్యులో 35 మందికి 29 మంది ఉత్తీర్ణులయ్యారు. సెకండ్ ఇయర్‌లో సీఈసీలో 14 మందికి గాను 7 గురు, ఎంపీహెచ్‌డబ్ల్యుఓలో 21 మందికి 20 మంది ఉత్తీర్ణత సాధించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో 283 మంది పరీక్షలకు హాజరుకాగా 62 మంది, ద్వితీయ సంవత్సరంలో 378 మందికి గాను 133 మంది ఉత్తీర్ణత సాధించారు. స్థానిక ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల నుంచి ప్రథమ సంవత్సరంలో మొత్తం 61 మంది పరీక్షకు హాజరుకాగా 35.3 శాతంతో 19 మంది ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరంలో 54 మంది విద్యార్థులకు గాను 48.35 శాతంతో 26 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ కాళహస్తి తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో బాలికలదే పైచేయి



ప్రశాంత్ | లిఖిత

బచ్చన్నపేట: మండల కేంద్రంలోని ఆదర్శ కళాశాలలో ఇంటర్మీడియట్ ఫలితాలలో బాలికలదే పైచేయి ఉన్నట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ కర్ల కృష్ణవేణి తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో పి. ప్రశాంత్ 900 మార్కులు, వి. దివ్య 896, సీఈసీలో అశ్విన్ 933, రాధిక 792, బైపీసీ ప్రథమ స్థానంలో ఈ.శిరీష933, కె. నందిని-833 మార్కులు సాధించినట్లు తెలిపారు. అలాగే ప్రథమ సంవత్సరం ఎంపీసీలో లిఖిత 461, సిరి 443, సీఈసీలో పావని 477, మౌనిక 439, బైపీసీలో రమ్య425, మౌనిక 391 మార్కులను సాధించారని చెప్పారు.

జఫర్‌గఢ్ మండలంలో..



అనూష | అర్చన | ఎస్.రక్షిత

జఫర్‌గఢ్: ఇంటర్మీడియట్ ఫలితాల్లో మండలంలోని వివిధ కళాశాలకు చెందిన బాలకలు ప్రతిభను కనబర్చారు. తెలంగాణ ఆదర్శ కళాశాలకు చెందిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విద్యార్థిని చిలువేరు అనూష 968 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. అలాగే ద్వితీయ సంవత్సరం బైపీసీలో ఉప్పునూతల అర్చన 926 సాధించింది. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో రక్షిత 432 మార్కులు సాధించింది. కస్తూర్బా కళాశాలకు చెందిన నిఖిత ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో 812, బైపీసీలో కె స్రవంతి 839 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో అనూరాధ 416, బైపీసీలో సంధ్యారాణి 403 మార్కులు సాధించారు.

సత్తా చాటిన గురుకుల విద్యార్థినులు



శ్రుతి | కార్తీక అశ్విత | జ్ఞానేశ్వరి

పాలకుర్తి టౌన్: ఇంటర్మీడియట్ ఫలితాల్లో పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయం విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారు. ప్రథమ సంవత్సరంలో పి.జ్ఞానేశ్వరికి 466/470 (ఎంపీసీ), పి.శ్రుతికి 431/440(బైపీసీ), ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఎస్.కార్తీక్ అశ్వితకు 967/1000 (బైపీసీ), కె. అక్షితకు 964/1000 (ఎంపీసీ) మార్కులు సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ అనుముల లక్ష్మి అభినందనలు తెలిపారు. అలాగే మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ ఇంటర్ గురుకుల బాలికల పాఠశాలలో ద్వితీయ సంవత్సరంలో జి.స్పందనకు 936/1000, (బైపీసీ), ఎల్ మౌనిక 911/1000(బైపీసీ), ఎం. సౌగంధిక 946/1000(ఎంపీసీ), ఇంటర్ ప్రథమ సంవత్సరంలో పి.లక్ష్మి ప్రసన్నకు 408/440 (బైపీసీ), ఇ.శృతికి 403/440(బైపీసీ), ఆర్.అంజలికి 458/470 (ఎంపీసీ) మార్కులు సాధించడం జరిగిందని పాఠశాల స్పెషల్ ఆఫీసర్ బి.నవీన్ తెలిపారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థినులను అభినందించారు. అలాగే టీటీడబ్ల్యూయూఆర్ బాలికల విద్యాలయం గూడూరు నుంచి ఇంటర్ రెండో సంవత్సరం బి. నిఖిత 910/1000, (ఎంపీసీ), బి జయంతి 902/1000(ఎంపీసీ), పి.యశస్విని 900/1000(ఎంపీసీ) ఎ.శిరిష 944/1000 (బైపీసీ), హెచ్ స్వాతి 943/1000 (బీపీసీ) ఎల్.మహేశ్వరి 942/1000(బైపీసీ) ఫలితాలు సాధించారని ప్రిన్సిపాల్ తెలిపారు.

మండల టాపర్స్‌గా
ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు



ఎ. అశ్విత | ఎం. కావ్య | భానుప్రసాద్

నర్మెట: ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు టాపర్స్‌గా నిలిచారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ సెకండియర్ 76 మందికి 71 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కాగా, మోడల్ స్కూల్ నుంచి 97 మందికి 93 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎంపీసీ విద్యార్థిని ఎ.అశ్విత 943 మార్కులతో మండల టాపర్‌గా, బైపీసీ విద్యార్థిని ఎం.కావ్య 936 మార్కులతో ద్వితీయ స్థానంలో, మోడల్ స్కూల్‌కు చెందిన బైపీసీ విద్యార్థి జాల భానుప్రసాద్ 930 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. కాగా, ప్రథమ సంవత్సరంలో జే. శ్రీజ (జీజేసీ) ఎంపీపీ 436 మార్కులతో, మోడల్ స్కూల్ విద్యార్థిని జి. స్నేహిత ఎంపీసీ (మోడల్ కాలేజ్) 446 మార్కులు సాధించారు.

మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



కల్యాణి | కార్తీక్ | సాత్విక

లింగాలఘణపురం: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఇంటర్మీడియట్ విద్యార్థులు ప్రతిభను చాటారు. ప్రభుత్వ స్కూల్‌లో అయినప్పటికి ప్రైవేట్‌కు దీటుగా ఫలితాలను సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 74 శాతం ఉత్తీర్ణత సాధించారు. అందులో బైపీసీలో బండారి కల్యాణి 966/1000, ఎంపీసీలో నోముల కార్తీక్ 936/10000, సీఈసీలో దామెర రాజశ్రీ 926/1000లు సాధించారు. అదే విధంగా ఫస్టియర్ బైపీసీలో సల్వెద్రి సాత్విక 431/440, సీఈసీలో బోయిని మధుప్రియ 478/500, ఎంపీసీలో గవ్వల మనీషా 445/470 సాధించారు.

ప్రభుత్వ కళాశాల విద్యార్థులు..



రేహాన్ బేగమ్ | ఎస్‌కె ఫిరోజ్ | జానకిరామ్

దేవరుప్పుల: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ వార్షిక పరీక్షలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ రాపోల ప్రభాకర్ తెలిపారు. వృత్తివిద్యాకోర్సు రెండో సంవత్సరంలో 90 శాతం, జనరల్ విభాగంలో 55 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీలో ఎస్.కె ఫిరోజ్ 848 మార్కులు, ఒకేషనల్ ఎంపీహెచ్‌డబ్ల్యూ విభాగంలో ఎండీ రెహానా 924 మార్కులు, మొదటి సంవత్సరం ఎంఎల్‌టీలో జానకిరామ్ 471 మార్కులతో టాపర్స్‌గా నిలిచారు.స్థానిక ఎస్వీ ఒకేషనల్ ప్రైవేటు జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫలితాలు 70 శాతం వచ్చాయని, ఇందులో ఎల్ఎం అండ్ డీటీ విభాగంలో మానుపాటి శ్రావ్య 942, ఎలక్ట్రిషియన్‌లో దూదిమెట్ల 941 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ పాలబిందెల సుభాష్ తెలిపారు.

1000కి 966 సాధించిన వైష్ణవి



చిల్పూరు: కొండాపూర్ గ్రామానికి చెందిన వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న కొండ వెంకటేష్- శ్యామల కూతురు వైష్ణవి ఎంపీసీలో 1000మార్కులకు గాను 966 సాధించింది. హైదరాబాద్ సనత్‌నగర్‌లోని ఎంజేపీ కళాశాలలో వైష్ణవి ఇంటర్ విద్యను అభ్యసించింది.

కొనుగోలు కేంద్రాల్లోని సమస్యలు పరిష్కరించాలి

జనగామ: స్థానిక వ్యవసాయ మార్కెట్‌తో పాటు జిల్లాలోని ధాన్యం కొనుగోలు సెంటర్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం పౌర సరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డీఎస్ చౌహాన్‌కు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందు నాయక్, నాయకులు ఆది సాయన్న, రామావత్ మీనాయక్, సొప్పరి సోమయ్య, మంగ బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

చెక్‌పోస్టును తనిఖీ చేసిన ఏసీపీ

జనగామ: వరంగల్-హైదరాబాద్ హైవే పెంబర్తి వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టును జనగామ ఏసీపీ అంకిత్ కుమార్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట జనగామ, నర్మెట, సీఐ, ఎస్సైలు తదితరులు ఉన్నారు.



చెక్‌పోస్టును తనిఖీ చేసిన ఏసీపీ

రఘునాథపల్లి పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన సీపీ



రఘునాథపల్లి: రఘునాథపల్లి పోలీస్‌స్టేషన్‌ను వరంగల్ సీపీ అంబటి కిషోర్‌ఝా బుధవారం సందర్శించారు. పోలీస్‌స్టేషన్‌లోని రికార్డుల వివరాలు, పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదుదారులతో గౌరవంగా మెదలాలని ఆయన సూచించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని ఆయన సూచించారు. ఈసందర్భంగా సీపీకి ఎస్సై డి.నరేష్ పుష్పగుచ్ఛం అందజేశారు.

అంతర్రాష్ట్ర అధికారుల పర్యటన

లింగాలఘణపురం: మండల కేంద్రం శుభాంజలి, నెల్లుట్ల వాసవి వీఓ, ఝాన్సీ మహిళా సంఘం, ధాన్యం కొనుగోలు కేంద్రం పనితీరును సమగ్ర ఎన్జీఓ నూఢిల్లీ ప్రతినిధి రామకృష్ణ, ఒడిషా నుంచి నితిన్ అధికారుల బృందం బుధవారం పరిశీలించింది. రుణాల చెల్లింపు, సంఘాలు, సమావేశాల నిర్వహణ తదితర అంశాల గురించి తెలుసుకున్నారు. బృందంతో అడిషనల్ డీఆర్‌డీఓ శ్రీనివాసు, డీపీఎం సమ్మక్క, అనిల్‌కుమార్, ఆర్‌ఎం నిర్మల తదితరులున్నారు. ఈ సందర్భంగా స్వీప్ ఆధ్వర్యంలో ఓటుహక్కుపై అవగాహన కల్పించారు. సమావేశంలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురికి తీవ్ర గాయాలు

రఘునాథపల్లి: ఆటోను ట్రాక్టర్ వెనుకనుంచి ఢీకొట్టిన ప్రమాదంలో మండలంలోని మేకలగట్టుకు చెందిన నలుగురికి తీవ్ర గాయాలైన సంఘటన నిడిగొండ వద్ద బుధవారం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. మేకలగట్టుకు చెందిన ముక్క శ్రీను కుటుంబసభ్యులు జనగామలో బంధువుల ఇంట్లో వివాహానికి తమ సొంత ఆటోలో వెళ్లి తిరిగి వస్తున్నారు. ఈ క్రమంలో నిడిగొండయూటర్న్ వద్ద మలుపు తిరుగుతున్న ట్రాక్టర్ వారు ప్రయాణిస్తున్న ఆటోను వెనుకనుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో నడుపుతున్న ముక్క శ్రీనుతో పాటు వెంకటనర్సయ్య, రామచంద్రు, సంతోషమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో ముగ్గురు చిన్నారులు, మరో మహిళకు స్వల్పగాయాలయ్యాయి. బాధితులను చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్‌లో జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

సంక్షిప్త సమాచారం

అరూరి రమేశ్‌ను గెలిపించాలి

రఘునాథపల్లి: వరంగల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి అరూరి రమేశ్ కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని బుధవారం మండలంలోని ఇబ్రహీంపూర్‌లో ఆ పార్టీ నాయకుడు దొరగొల్ల రవియాదవ్ నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మూడో సారి బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. పార్టీ కార్యకర్తలు, ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేసి రమేశ్ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

బచ్చన్నపేట: గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆయా జీపీ కార్యదర్శులు బుధవారం తనిఖీలను నిర్వహించారు. ప్రతి బుధవారం అంగన్ వాడీ కేంద్రాల తనిఖీలో భాగంగా రిజిస్టర్లను, ఆహార పదార్థాలను, గుడ్లను పరిశీలించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

కూలీల సంఖ్య పెంచాలి

చిల్పూరు: జాతీయ ఉపాధిహామీ పనుల్లో కోసం కూలీల సంఖ్య పెంచడంలో కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని మండల ప్రత్యేకాధికారి విక్రమ్‌సింగ్ రాథోడ్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ బొమ్మిశెట్టి సరిత అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణాజీగూడెం ఎంపీటీసీ సాదం నర్సింహులు సభకు సభ్యులు, అధికారులు హాజరు కానందున సభను వాయిదా వేయాలని కోరగా ఎంపీపీ సభను వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో ఎంపీడీఓ బర్మావత్ శంకర్‌నాయక్, ఎంపీఓ మధుసూదన్, ఆర్ఐ కల్వల శ్రీనివాస్, పీఆర్ఏఈ నరేష్‌బాబు, ఐకేపీ ఏపీఎం ఈద రమేష్‌కుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ దూలమ్మ, వైస్ ఎంపీపీ భూక్య సరిత, ఎంపీటీసీ ఎన్నకూస కుమార్, మండల పశువైద్యాధికారి మూడిక అనేష్, ఏఈఓ వినయ్‌కుమార్ పాల్గొన్నారు.

మండల సభ వాయిదా

బచ్చన్నపేట: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ఎంపీపీ బావండ్ల నాగజ్యోతి తెలిపారు. బుధవారం నిర్వహించిన మండల సభలో 13 మంది ఎంపీటీసీలకు ఒక్క అల్వాల రాధ మాత్రమే హాజరుకాగా మెజార్టీ ఎంపీటీసీల కోరం లేనందున, ఎంపీ ఎన్నికల కోడ్ ఉన్నందున వాయిదా వేసినట్లు తెలిపారు. ఎంపీడీఓ రఘురామకృష్ణ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

అందుబాటులో ఫ్రీజర్లు

బచ్చన్నపేట: మండలంలోని పలు గ్రామాల్లో బాడీ ఫ్రీజర్లు అందుబాటులో ఉన్నాయని లయన్స్ క్లబ్ పాస్ట్ జోనల్ చైర్మన్ లయన్ చల్ల శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మండలంలోని పడమటికేశ్వాపూర్ గ్రామంలో మాట్లాడారు. అవసరమున్న వారు వినియోగించుకోవాలని సూచించారు.

క్యామ మల్లేశ్‌ను గెలిపించుకుందాం..

బచ్చన్నపేట: బీఆర్‌ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పీఏసీఎస్ చైర్మన్ పులిగిళ్ల పూర్ణచందర్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరైన అనంతరం మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు సన్మానం చేశారు.

26న వాహనాల వేలం

పాలకుర్తి: వివిధ ప్రొహిబిషన్, ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన 4 ద్విచక్ర వాహనాల వేలం వేయనున్నట్లు పాలకుర్తి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ బి.సంతోష్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు చెప్పారు.

కాంగ్రెస్‌లో చేరిక

చిల్పూరు: మల్కాపూర్ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు బుధవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పోలేపల్లి రంజిత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య గెలుపుకు కృషిచేస్తామన్నారు.

పంజా కల్పనను గెలిపించండి

దేవరుప్పుల: వరంగల్ ఎంపీ బీఎస్‌పీ అభ్యర్థి పంజా కల్పనను గెలిపించాలని బీఎస్పీ మండల అధ్యక్షుడు చింత గణేష్ కోరారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం రాజ్యాధికారం దక్కాలంటే బీఎస్పీని బలపర్చాలని, ప్రస్తుత పాలకవర్గాలు మూసపద్ధతిన పాలన కొనసాగిస్తూ దోపిడీవర్గాలు మమేకమవుతూ బడుగు, బలహీన, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు తీరని అన్యాయం చేస్తున్నాయని ఆరోపించారు.

పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన

స్టేషన్‌ఘన్‌పూర్: ఇప్పగూడెం గ్రామంలో ముదిరాజ్‌ల కులదైవమైన పెద్దమ్మతల్లి, గ్రామదేవత ఎల్లమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాల్లో భాగంగా మూడో రోజు బుధవారం ఘనంగా పూజలు చేపట్టారు. పెద్దమ్మతల్లి-ఎల్లమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ చైర్మన్ పిట్టల శ్రీనివాస్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో పురోహితులు, వేదపండితులు మంత్రోచ్చరణల మధ్య శాస్త్రోయుక్తంగా పెద్దమ్మతల్లి, ఎల్లమ్మతల్లి విగ్రహాల ప్రతిష్ఠాపన చేపట్టారు.

ఘనంగా బొడ్రాయి పండుగ

తరిగొప్పుల: మండలకేంద్రంలో బుధవారం బొడ్రాయి పునఃప్రతిష్ఠ, దుర్గామాత, పెద్దమ్మతల్లి, ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన క్రతువును గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. అనంతరం కమిటీ బాధ్యుడు ,ఎంపీటీసీ అర్జుల మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రతిష్ఠాపనకు ఆర్థికంగా సహకరించిన దాతలను శాలువాతో సన్మానించారు.

ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠాపనోత్సవం

జఫర్‌గఢ్: మండల కేంద్రంలోని ఉమా నీలకంఠ పరమేశ్వరస్వామి ఆలయంలో ధ్వజస్తంభ పునప్రతిష్ఠాపన బుధవారం ఘనంగా నిర్వహించారు.

బహిరంగ ప్రకటన

Sd/- Y. CHANDRA RUSHI, B.Sc., LL.B.
ADVOCATE & NOTARY,
Opp: Court Lane, Jangaon Dist. Cell: 9848430926

బహిరంగ ప్రకటన

Sd/- Y. CHANDRA RUSHI B.Sc., L.L.B.
Advocate & Notary, # 1-2-273, Opp: Court, Brundavan Colony,
JANGAON Town & Dist. Cell: 9848430926

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
కె. మల్లేష్ (S.R) : 9849921793 (పాలకుర్తి)
యం.డి. ఖలీల్ (S.R) : 8179719313 (జనగామ)
జి. రవియాదవ్ (A.C.O) : 9032782191